ఉంది. పల్లెలోకి పోతున్న నీళ్ళలో తన కన్నీళ్ళున్నాయి. వాళ్ళు ఈ నీళ్ళే తాగులారు. కన్నీళ్ళు కలిపిన నీళ్ళు! ఇంత కాలం, సంవత్సరం నుంచి. వాళ్ళు ఈ నీళ్ళే తాగుతున్నారు. ఈ బొట్లు విషం బొట్లా? ఏమో తెలియదు. ఎవరు చనిపోలేదు. చనిపోయిన వాళ్ళెవరూ బ్రతకలేదు. ఈ కన్నీరు అమృతం కాదు.

'మాతే! ఏం జేత్తన్నా!'


మేనత్త, అత్తకూడా పలకరించిన తీరుకి ఉలిక్కిపడ్డ కోడలు బదులు పలకలేదు కానీ, ఆరదోసిన కాళ్ళు దగ్గరకు లాక్కొని తన కాళ్ళ మీద తన అధికారం నిలుపుకొంది.

మాతమ్మ అత్తకు బదులు చెప్పలేదు. ఆమె సమాధానం కోసం చూడలేదు. మాతమ్మకు బదులు చెప్పకూడని కోపం లేదు. దుఃఖం లేదు. అది పలకరింపు. ప్రశ్న కాదు. ఈమె కాళ్ళు కదపటమే జవాబు. వోరక్కరలేదు.

అత్త నీళ్ళు తోడుకొని వెళ్ళిపోయింది.

మాతమ్మ రోజంతా గోడకు వీపు మోటించి కూర్చుని ఉంటోంది. ఏడుస్తూ ఉంటోంది. సంవత్సరం నుంచీ అంతే! తింటుందో తినదో తెలియదు. నిద్రపోతుందో పోదో తెలియదు. ఆమె పని అంతా బావిని చూస్తూ కూర్చుండమే.

బావిని ఊదుస్తున్నప్పుడే చలనం! పొద్దువొక పారి. మాపటేలొకసారి. అంతే! మరో దశలో ఆమెనెవరూ చూచి ఉండరు.



# రెండు కన్నీటి బొట్లు

కొలకలూరి ఇనాక్

పదేళ్ళ వాడు పక్కూరి తమ్ముడి కూతుర్ని అత్త తీసుకొచ్చి కొడుకులా చేసుకొంటే కొత్త పెళ్ళికూతురులా ఆ ఊరు వచ్చింది మాతమ్మ. ఆ రోజుల్లో మాతమ్మ కాలు నిలిచేది కాదు. కాలుగాలిన పిల్లిలా తిరిగేది. అగమ్మ కాకిలా ఎగిరేది. ఇప్పుడా చలనమే లేదు. కదలికే లేదు. ఉత్సాహమే లేదు.

అంతా శూన్యం! ఎంత మార్పు!

ఆగని మనిషి ఆగిపోయింది. తిరిగే మనిషి ఆగిపోయింది. ఎగిరేది కూలబడింది. చైతన్యం స్తబ్ధమైపోయింది. ఈ బ్రతికి ఉన్న మనిషి బతికి లేదు.

